
బడ్జెట్‌పై ప్రత్యేక కథనాలు లోపలిపేజీల్లో




మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


బుధవారం WEDNESDAY 24.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 29 ‖ వెల (Price) రూ.6.50


తదియ

బుధవారం, సూర్యోదయం: 5-53, సూర్యాస్తమయం: 6-52. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ ఉదయం 7-31 వరకు, తదుపరి చవితి తెల్లవారుజామున 4-41 వరకు. నక్షత్రం: శతభిషం సాయంత్రం 6-14 వరకు. వర్జ్యం: రాత్రి 12-07 నుంచి రాత్రి 1-35 వరకు. రాహుకాలం: పగలు 12-22 నుంచి పగలు 1-59 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-56 నుంచి పగలు 12-48 వరకు. అమృతకాలం: ఉదయం 11-39 నుంచి రాత్రి 1-07 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 9-26 గంటలకు.



PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## బీహార్‌కు భారీ బడ్జెట్

## ఆంధ్రాకు అదిరే ప్యాకేజీ

# తెలంగాణకు గుండు సున్నా!






తెలంగాణభవన్‌లో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేస్తున్న అధినేత కేసీఆర్

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

పార్లమెంటులో నోరైనా ఎత్తని తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు

వేతన జీవులకు తీవ్ర నిరాశ.. కొత్త రెజిమ్‌లో ఐటీ ఊరట అంతంతే

ఎరువులు, ఆహార, వంటగ్యాస్ సబ్సిడీలో 32 వేల కోట్ల భారీ కోత

వెండి, బంగారంపై సుంకం తగ్గింపు.. దాదాపు 4 వేలు తగ్గిన రేటు

భూములకు ఆధార్.. నిత్యావసరాల ధరల కట్టడిపై నిర్మల మౌనం



**48.2** లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్

- నిరుద్యోగులకు మూడు కీలక స్కీమ్‌లు
- కొత్త ఉద్యోగులకు ఉద్దీపన చర్యలు
- ఆవాస్ యోజన కింద 3 కోట్ల ఇండ్లు
- రైల్వే ఆధునికీకరణ, భద్రతకు లక్ష కోట్లు
- పారిశ్రామిక కార్మికులకు అద్దె గృహాలు
- ఫోన్లపై కస్టమ్స్ డ్యూటీ 15% తగ్గింపు
- యూజీసీ, ఐఐటీలకు నిధుల్లో కోత

'తెలంగాణ ఆత్మగౌరవం కాపాడాలన్నా, రాష్ట్రం హక్కులు పరిరక్షించాలన్నా.. ఢిల్లీ మెడలు వంచి నిధులు తేవాలన్నా, నదుల నీళ్లలో మన వాటా మనకు దక్కాలన్నా.. సింగరేణి ప్రైవేటుపరం కావొద్దన్నా.. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉండాల్సిన అవసరమున్నది. ప్రజలుగా మీరిచ్చే బలమే నా బలం. పైన కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. అది ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సిన అవసరమొస్తది. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే తెలంగాణకు కావాల్సినన్ని నిధులు బాజాప్తా తెచ్చుకోవచ్చు'... ఎంపీ ఎన్నికల సమయంలో కేసీఆర్ జిల్లా జిల్లా తిరిగి చెప్పిన మాట ఇది. ఇవ్వాళ్టి కేంద్ర బడ్జెట్‌ను చూస్తే ఈ మాటలెంత సత్యమో అర్థమవుతున్నది.

జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే.. ఒక పార్టీ ఢిల్లీ నుంచి కేంద్రమంత్రి పదవులు తెచ్చుకున్నది! మరోపార్టీ ఢిల్లీకి కప్పం కడుతున్నది! మరి తెలంగాణకు ఒరిగిందేంది?

48 లక్షల కోట్ల బడ్జెట్‌లో నాలుగు పైసలు రాలె! 80 పేజీల నిర్మల ప్రసంగంలో ఒక్కసారైనా 'తెలంగాణ' పేరు వినపడలె! ఉమ్మడి రాష్ట్రంలో ఒకాయన అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని నిషేధిస్తే.. ఆయన మద్దతుతో కేంద్రంలో నిలబడిన ప్రభుత్వం ఈరోజు బడ్జెట్‌లో 'తెలంగాణ' పదం లేకుండా చేసింది.

దేశాన్ని సాకుతున్న రాష్ట్రాల్లో ముందున్న తెలంగాణ.. ఇప్పుడు ఢిల్లీలో ఎవరికీ పట్టని ఓ అనాథ! ఇక్కడినుంచి ఎన్నికై సభలో కూర్చున్న ఎంపీలు మూగ ప్రేక్షకులు! నిర్మల పద్దులో నిర్లక్ష్యంపై పంజాబ్ వాళ్లు గొంతెత్తారు. కర్ణాటక వాళ్లు కత్తులు నూరారు. బెంగాల్ వాళ్లు గర్జించారు. కానీ తెలంగాణ గొంతుకలే సభ లోపలా బయటా పెగలలేదు. ప్రాంతీయ పార్టీలను గెలిపించుకున్న రాష్ట్రాలు కొమ్ములు విసిరి నిధులు మళ్లించుకుంటుంటే మన జాతీయపార్టీ ప్రతినిధులు అధిష్ఠానాలముందు తలవంచుకు తిరుగుతున్నారు. పోలవరంతో దేశానికి ఆంధ్రా ఆహార భద్రత ఇస్తుందని నిర్మలమ్మ చెప్తే, మరి దేశంలోనే అత్యధిక ధాన్యం పండించిన అన్నపూర్ణ తెలంగాణ సంగతేమిటని అడిగె దిక్కు లేకపోయింది.

ఇదేమని నిలదీసే ఇంటి పార్టీ లేని లోటు వెక్కిరిస్తుంటే.. తెలంగాణకు 'రిక్తహస్త ప్రణాళిక'ను కేంద్రం తన బడ్జెట్ ద్వారా ప్రకటించింది. ఇప్పుడొకటే ప్రశ్న! ఈ జాతీయపార్టీలతో తెలంగాణకు ఒరిగేదేమిటి? ఉత్సవ విగ్రహాల వంటి ఆ పార్టీ ప్రతినిధులతో ఒనగూరేదేమిటి?

# కాంగ్రెస్‌ను ఉతుకుడే!

- సమస్యల పరిష్కారంలో ముందుందాం
- ఇవి క్లిష్టపరిస్థితులు కాదు ఇష్టపరిస్థితులే
- చంద్రబాబు, వైఎస్ వంటివారితోనే కొట్లాడా
- పార్టీ మారినోళ్ల గురించి పట్టించుకోవద్దు
- పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఏం తక్కువ చేశాం
- కొత్త నాయకత్వాన్ని తయారుచేసుకుందాం
- అసెంబ్లీకి వస్త.. ఏం మాట్లాడుతరో చూస్త
- బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు
- ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం
- మండలి బీఆర్ఎస్ పక్ష నేతగా సిరికొండ

హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కావాల్సినంత టైం ఇచ్చామని, ఇక ఉపేక్షించేది లేదని, ఉతుకుడేనని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడు నెలల పాలనతో ప్రజలు సంతృప్తిగా లేరని, చెప్పిన మాటలకు, ఆచరణకు పొంతనలేదని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనను తూర్పారబట్టారు. డిసెంబర్ 9న › 11వ పేజీలో

## అగ్నిపర్వతంలా ఉన్న!

సొంతబిడ్డ జైల్లో ఉంటే కన్న తండ్రిగా బాధ ఉండదా..? నేనిప్పుడు అగ్నిపర్వతంలా ఉన్న. రాజకీయ కక్షతోనే నా కూతురును జైల్లో పెట్టారు' అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో కేసీఆర్ అన్నారు. కవిత గురించి మాట్లాడాల్సి వచ్చినపుడు ఆయన ఒకింత ఉద్విగ్నతకు లోనయ్యారు.






## జాతీయ పార్టీలకు 16 ఎంపీలిస్తే ఏం ఒరిగింది?


- ఏపీ, బీహార్‌కు దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి
- స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు రక్ష
- బడ్జెట్‌లో ఏపీకి అధిక నిధులపై బాధ లేదు..
- తెలంగాణ ప్రస్తావనే లేకపోవడం శోచనీయం
- బీజేపీకి రాష్ట్ర ప్రజలు తప్పక బుద్ధిచెప్తరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ) : తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకిస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలని, కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్, బీహార్‌కు దక్కిన నిధులను చూసైనా ఆలోచన చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముందని చెప్పారు. పార్లమెంట్‌లో గులాబీ కండువా కప్పుకొన్న ఎంపీలు ఉండి ఉంటే కేంద్ర వివక్షను గట్టిగా వ్యతిరేకించేవారని, 8 మంది ఎంపీలనిచ్చినా బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు 'పెద్ద గుండు సున్నా' పెట్టిందని, ఆ పార్టీకి తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌పై మంగళవారం › 11వ పేజీలో

## మరో నేతన్న బలవన్మరణం › 12


7 నెలలుగా ఉపాధిలేక ఆత్మహత్య



## కాంగ్రెస్ అవినీతిని బయటపెడ్తం

- పౌరసరఫరాల శాఖలో వందల కోట్ల కుంభకోణం
- ఎక్సైజ్‌శాఖలో అక్రమాలను ప్రజలముందు ఉంచుతం
- హామీలు నెరవేర్చుమన్నందుకు నిరుద్యోగులపై లాఠీలా?
- వారి సమస్యలపై అసెంబ్లీలో నేడు వాయిదా తీర్మానం
- రుణమాఫీ, రైతు భరోసా ధోకాపై ప్రభుత్వాన్ని నిలదీస్తం
- ఇస్తామన్న 4వేల పింఛన్ ఎటుపాయె? కొత్తవి ఏమాయె?
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై విద్యార్థులను గోస పెడ్తున్నరు
- ఢిల్లీతో రేవంత్ సత్సంబంధాలు నిధులు తేలేదెందుకు?
- 25, 26 తేదీల్లో మేడిగడ్డ, కన్నెపల్లిల్లో బీఆర్ఎస్ పర్యటన
- ప్రజాసమస్యలపై కేసీఆర్ సారథ్యంలో పోరు: హరీశ్ › 11



## లాస్య నందితకు అసెంబ్లీ నివాళి

- సభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సీఎం రేవంత్
- లాస్య కుటుంబానికి అండగా ఉంటాం: కేటీఆర్
- సభ రేపటికి వాయిదా
- 31 వరకే అసెంబ్లీ సెషన్
- 25న రాష్ట్ర బడ్జెట్.. › 11
- నాలుగు రోజులు చర్చ